www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 28 ఫిబ్రవరి 2024 5 తూర్పుగోదావరి

నేడు మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని వి.ఎల్.పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో బుధవారం మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్టు ఎంపీ మార్గాని భరత్‌రామ్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పదో తరగతి నుంచి పీజీ వరకూ చదివిన ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మెగా జాబ్‌మేళాకు ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలతో సహా 150 వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై ఉద్యోగావకాశాలు కల్పిస్తారన్నారు. ఐదు వేల మందికి ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు వచ్చేలా ఏర్పాట్లు చేశామన్నారు. 8వేల మంది వరకూ రిజిస్ట్రేషన్ చేసుకుంటారని అంచనా వేస్తున్నామన్నారు. అభ్యర్థులు నేరుగా బుధవారం ఉదయం 9 గంటలకు జాబ్ మేళా కు వచ్చి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని ఎంపీ భరత్ తెలిపారు.

సమస్యాత్మక కేంద్రాలపై నివేదిక ఇవ్వాలి

జూమ్ కాన్ఫరెన్స్‌లో కలెక్టర మాధవీలత

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం, రాజానగరం

ఎన్నికల నేపథ్యంలో అధికారులు పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించాలని, సమస్యాత్మక కేంద్రాలను మరోమారు పరిశీలించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఏడు నియోజక వర్గాల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలతో ఆమె జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,569 పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. వాటిలో ఓటరు జాబితా అనుగుణంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకణపై నివేదిక అందివ్వాలన్నారు. 1500పై బడి ఓటర్లు, ఓటర్ల నివాస ప్రాంతం నుంచి దూరంగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు తగిన కారణాలు తెలియ చేస్తూ ప్రతిపాదనలు పంపాలన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి వల్నరబిలిటీ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. రాజానగరం నియోజక వర్గంలో 10 వల్నరబిలిటీ, 50 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, అనపర్తి నియోజక వర్గంలో 67 సమ స్యాత్మక కేంద్రాలు, రాజమండ్రి సిటీ నియోజక వర్గంలో 13 వల్నరబిలిటీ, 36 సమస్యాత్మక కేంద్రాలు, రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో 7 వల్నరబిలిటీ, 15 సమస్యాత్మక కేంద్రఆలు, కొవ్వూరులో 35 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, నిడదవోలులో 41 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గోపాలపురంలో 62 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తించామన్నారు.

జూమ్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

ఫిబ్రవరి 27 నాటికి ఓటరు జాబితా నమోదు, మార్పులు చేర్పులు, తొలగింపుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 45 రోజుల నుంచి 9,789 ఫారం 6 , 6ఎ, 7, 8 పెండింగులో ఉండగా వాటిలో 3,185 పరిష్కారం అయ్యాయన్నారు. మిగిలిన 6,604 దరఖాస్తులకు పరిష్కారం చూపాలన్నారు. ఓట్ల తొలగింపు విషయంలో తగిన ధ్రువీకరణ పత్రాలను తీసుకోవాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో డిఆర్ఒ జి.నరసింహులు, పార్లమెంట్ నియోజక వర్గ సహాయ ఆర్ఒ ఆర్.కృష్ణనాయక్, డిటి సునీల్, జెసి తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్ దినేష్‌కుమార్, కొవ్వూరు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారు.

రాజానగరంలో సచివాలయం సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

ఓటింగ్ శాతం పెరిగేలా అవగాహన కల్పించాలి

ఓటింగ్ శాతం పెరిగేలా ఓటర్లకు అవగాహన కల్పించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత ప్రత్యేక స్వీప్ కార్యకలాపాలను చేపట్టాల్సి ఉంటుందన్నారు. మంగళవారం రాజానగరం నియోజక వర్గం పరిధిలో దివాన్ చెరువు, లాలా చెరువు ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదైన పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక స్వీప్ కార్యకలాపాలను చేపట్టాల్సి ఉందన్నారు. ఆలాంటి పిఎస్‌లను గుర్తించాలన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో రాజానగరం నియోజక వర్గంలో దివాన్ చెరువు , లాలా చెరువు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలల పరిధిలోని పిఎస్‌లలో ఓటింగ్ 65 శాతం కంటే తక్కువ నమోదైందన్నారు. ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసేందుకు పర్యటించినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట రాజానగరం ఆర్ఒ, ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి, తహశీల్దార్ జి.కనకరాజు, బిఎల్ఒలు, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కోతలు లేకుండా వేతనాలు ఇవ్వాలి

ఆర్‌టిసి డిఎం, కమర్షియల్ మేనేజర్‌లకు నాయకుల వినతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎపిఎస్ఆర్‌టిసి కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలు కోతలు లేకుండా ఇవ్వాలని ఎపిఎస్ఆర్‌టిసి కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి.పవన్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ మంగళవారం రాజమహేంద్రవరం ఆర్‌టిసి డిపో మేనేజర్ ఎస్.కె.షబ్నం, కమర్షియల్ మేనేజర్ కె.మధులకు వినతిపత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాజమహేంద్రవరం ఆర్‌టిసి డిపోలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలను చట్ట ప్రకారం చెల్లించకుండా, కాంట్రాక్టర్ కోత పెడుతున్నారన్నారు. ఫలితంగా ఒక్కో కార్మికుడు రూ. 2వేల నుంచి రూ. 3వేల వరకూ నష్టపోతున్నారన్నారు. అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, డేటా ఎంట్రి ఆపరేటర్స్, స్వీపర్లకు ఇచ్చే వేతనాల్లో కాంట్రాక్టర్లు భారీ మొత్తంలో కోత విధిస్తున్నారన్నారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యోగులు, కార్మికులు పోరాడటానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. నెలకు నాలుగు వారంతపు సెలవులు, పబ్లిక్ హాలిడేస్ వంటి సెలవులను కూడా సక్రమంగా ఇవ్వట్లేదన్నారు. విశాఖ వంటి డిపోలో అవుట్‌సోర్సింగ్ కార్మికులకు చట్ట ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారని, దానిని పరిగణలోకి తీసుకుని రాజమహేంద్రవరం డిపోలో కూడా కనీస వేతనాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌టిసి రాష్ట్ర కార్పొరేషన్ 2023 నవంబర్ 15న ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా పెరిగిన జీతాలను నేరుగా కార్మికులు, ఉద్యోగుల బ్యాంకు ఖాతాలకు పతినెలా 10వ తేదీలోపు జమ చేయాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ అమౌంట్ కార్మికుల ఖాతాలో జమ చేసి రశీదులను ఇవ్వాలన్నారు.

అంగన్‌వాడీలపై అధికారుల వేధింపులు తగదు

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులోవ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఐసిడిఎస్ అధికారులు తమ హక్కుల కోసం ఒక పక్క పోరాడుతున్నారని, ఇదే సమయంలో కొంత మంది అంగన్‌వాడీలను వేధిస్తున్నారని, ఇది తగదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల రాజమహేంద్రవరం ఐసిడిఎస్ పరిధిలో పనిచేసే సిడిపిఒలు, సూపర్‌వైజర్లు, ఇతర అధికారులు సమావేశం అయ్యారన్నారు. ఐసిడిఎస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు గుర్తింపు లేదని, ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, సమస్యలు పరిష్కరించలేదని, సమస్యలు పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని నాయకులు ఆ సమావేశంలో పిలుపునిచ్చారన్నారు. దీన్ని సిఐటియు స్వాగతిస్తుందని తెలిపారు. అదే తరుణంలో 42 రోజులు పాటు సమస్యలు పరిష్కారం కోసం, వేతనాలు పెంపు, గ్రాడ్యూటీ అమలు కోసం, అత్యల్ప జీతాలు తీసుకుంటూ, క్షేత్రస్థాయిలో అన్ని పనులూ చేస్తున్న అంగన్‌వాడీలు సమస్యలు పరిష్కరించమని పోరాటం చేస్తే కొంతమంది సిడిపిఒలు, సూపర్‌వైజర్లు, ఐసిడిఎస్ అధికారులు సమ్మె విచ్చిన్నానికి ఎన్నో ప్రయత్నాలు చేశారన్నారు. ఉద్యోగాలు పోతాయని అంగన్‌వాడాలపై బెదిరింపులకు దిగారన్నారు. సమ్మె విరమణ అనంతరం కూడా అంగన్‌వాడీ సెంటర్ల తనిఖీ పేర తీవ్రంగా వేధిస్తున్నారన్నారు. ఏనాడు విజిట్‌లకు వెళ్లని అధికారులు కూడా ఉదయం 8.30 గంటలకు ఉద్యమంలో నాయకత్వం వహించిన అంగన్‌వాడీలు పనిచేస్తున్న కేంద్రాలకు వెళ్లి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. షోకాజ్ నోటీసులు ఇస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఐసిడిఎస్‌ను కాపాడుకోవడం కోసం, సిఐటియు అనుబంధ అంగన్‌వాడీ యూనియన్ ఐసిడిఎస్ ప్రారంభం నుంచి కృషి చేస్తుందన్నారు. అందులో పని చేసే ఉద్యోగులు, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఇప్పటికైనా అంగన్‌వాడీలపనై వేధింపులు మానుకోవాలని, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని కోరారు.

టెట్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో టెట్ పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. మార్చి 9వరకూ ఈ పరీక్షలు జరుగుతాయని జిల్లా పాఠశాల విద్యా శాఖాధికారి కె.వాసుదేవరావు తెలిపారు. స్థానిక లూథర్ గిరిలోని రాజీవ్ గాంధీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లోని ఇయాన్ డిజిటల్ జోన్, ఐడి జెడ్ లూథర్ గిరి కేంద్రాలను ఆయన మంగళవారం సందర్శించారు. వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్ష రెండు సెషన్‌లుగా జరుగుతుందన్నారు. ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకూ, రెండో సెషన్ 2.30 నుంచి 5 గంటల వరకూ జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. అభ్యర్థులు నిర్దేశిత సమయానికే హాజరావాలన్నారు. ఇయాన్ డిజిటల్ జోన్ సెంటర్‌లో జరిగిన పరీక్షకు మొదటి సెషన్‌లో 730 మందికి 665 మంది హాజరయ్యారని డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ దిలీప్ కుమార్ తెలిపారు. రాజమహేంద్రవరం డివైఇఒ వి.బి.ఎస్.నారాయణ ఆయన వెంట ఉన్నారు.

హాల్‌టిక్కెట్లు పరిశీలిస్తున్న డిఇఒ వాసుదేవరావు

గ్యాస్ డెలివరీ సమయంలోనే ఇకెవైసి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసే సమయంలోనే లబ్ధిదారులకు ఇకెవైసి చేయాలని జెసి తేజ్ భరత్ అన్నారు. మంగళవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో గ్యాస్ డీలర్లు, ఏజెన్సీ ప్రతినిధులతో పౌర సరఫరాలు శాఖా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడారు. గ్యాస్ సిలిండర్ల డెలివరీ చేయు విధానంలో పోర్టబులిటీ విధానం అమలు చేయడం ద్వారా వినియోగదారులుకు త్వరితగతిన సేవలు అందించాల్సి ఉంద న్నారు. ఆ క్రమంలో ఇకెవైసి కోసం వినియోగదారులను గ్యాస్ ఏజెన్సీల వద్దకు రప్పించకుండా డెలివరీ బోయ్ సదరు యజమాని యొక్క ఇకెవైసి నమోదు చేయాలన్నారు. ఈమేరకు డెలివరీ బాయ్స్‌కి సూచనలు చేయాలన్నారు. సిలిండరు డెలివరీకి అదనపు చార్జీలు వసూలు చేయరాదన్నారు. డెలివరీ సమయంలో గ్యాస్ రీఫిల్ బరువు, సీల్ నిర్ధారణ, ఆన్‌లైన్ విధానంలో చెల్లింపుల కోసం తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. తప్పనిసరిగా రశీదు జారీ చేయాల్సి ఉంటుందన్నారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్స్ దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి పి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థిని గెలవనివ్వం

- విలేకర్ల సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాటంశెట్టి
- నాలుగో రోజుకు నిరవధిక దీక్ష

ప్రజాశక్తి-గోకవరం

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో జగ్గంపేట నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిని గెలవనివ్వబోమని జనసేన పార్టీ ఇన్‌ఛార్జి పాటంశెట్టి సూర్యచంద్ర వెల్లడించారు. పాటంశెట్టి దంపతులు అచ్చుతాపురంలో చేపట్టిన దీక్ష మంగళవారం నాటికి నాలుగోరోజుకు చేరింది. ఈ సందర్భంగా దీక్షా శిబిరం వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన వద్ద డబ్బు లేని కారణంగా టిక్కెట్టు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీక్ష కొనసాగిస్తున్నప్పటికీ పొత్తు ధర్మాన్ని తప్పకుండా నేటి వరకు టిడిపికి అనుకూలంగానే ఉన్నానన్నారు. దీక్ష చేపట్టి నాలుగు రోజులు గడుస్తున్నా జ్యోతుల నెహ్రూ కనీసం పరామర్శించకపోవడం దారుణమన్నారు. జ్యోతుల నెహ్రూ పొత్తు ధర్మాన్ని పాటించబోమని, జనసేనకు ఓటు వేయబోమని గతంలోనే ఆయన అన్న విషయాన్ని గుర్తు చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జగ్గంపేట నుంచి పోటీ చేస్తే లక్ష మెజార్టీతో గెలుపును బహుమతిగా ఇస్తానన్నారు. గడిచిన ఐదేళ్లకాలంలో జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి కుటుంబసభ్యులతో కలిసి, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశామన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో జ్యోతుల నెహ్రూని ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవనివ్వబోమని స్పష్టం చేశారు. పవన్‌కళ్యాణ్ జగ్గంపేట నుంచి పోటీ చేసే నిర్ణయాన్ని త్వరితగతిన వెల్లడించాలని, అప్పటి వరకు దీక్ష కొనసాగుతుందని లేని పక్షంలో తన భార్యతో కలిసి తుది శ్వాస విడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దీక్షా శిబిరం వద్దే విలేకర్లతో మాట్లాడుతున్న పాటంశెట్టి సూర్యచంద్ర

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు...

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సహాయ ఎన్నికల అధికారి, తహశీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులు, ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జనవరి 22న ప్రచురించిన ఓటర్ల జాబితాలో ఏమైనా తప్పులుంటే సరి చేసుకోవడమే కాకుండా కొత్త ఓటర్లను నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. తిరుగుడు మెట్ట, వేగేశ్వరపురం, మలకపల్లిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు నామన పరమేశ్వరరావు, యాళ్ల బాబూ రావు, ఐ.మణికంఠ, ఐ.రామకృష్ణ, తహశీల్దార కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఓపెన్‌ల్యాబ్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

స్థానిక ప్రభుత్వ ఆటానమస్ కళాశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన ఓపెన్ ల్యాబ్ డేకు విశేష స్పందన వచ్చిందని ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనను డిగ్రీ కళాశాలల ఆర్‌జెడి డాక్టర్ చప్పిడి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవం ప్రాముఖ్యతను, స్వదేశీ విజ్ఞానం, వికసిత భారత అభివృద్ధి గురించి తెలిపారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శన నమూనాలను ఆసక్తిగా తిలకించారు. చంద్రయాన్ -3 నమూనా, అవరోధాలను గుర్తించే రోబో, రసాయన శాస్త్రం నుంచి పర్యావరణ హిత ప్లాస్టిక్, అమ్ల వర్షాలు, మైక్రో బయాలజీ విభాగం నుంచి జన్యు మార్పిడి ద్వారా ఉత్పత్తి అయ్యే పంటలు, కలుషిత ఆహారమును గుర్తించు విధానం, సాంఖ్యక శాస్త్ర విభాగం నుండి సైబర్ క్రైమ్‌లో రకాలు, కృత్రిమ మేధ, వక్ష శాస్త్రం విభాగం నుంచి ప్రకృతి సేద్యం, సమీకృత సేద్యంలో రకాలు, జంతు శాస్త్రం నుంచి గుండె, మూత్ర పిండాలు పనిచేసే నమూనాలు, భూగోళ శాస్త్రం విభాగం నుండి ఖండ చలన సిద్ధాంతం, అగ్ని పర్వత విస్ఫోటన నమూనాలు, భూ విజ్ఞాన శాస్త్రం నుంచి పునరుత్పాదక శక్తి వనరుల నమూనాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి కె.వాసుదేవరావు ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులు వీటిని తిలకించారు.

ఓపెన్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఆర్‌జెడి కృష్ణ

వినతిపత్రం అందిస్తున్న ప్రిన్సిపల్

భూపతిపాలేనికి బస్సు సర్వీసు కోసం వినతి

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని భూపతిపాలెం గ్రామానికి బస్సు సర్వీస్ నడపాలని భూపతిపాలెం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బేతపూడి రవి గోకవరం ఆర్‌టిసి డిపో మేనేజర్ రామన్నదొరకి మంగళవారం వినతిపత్రం అందించారు. భూపతిపాలెం గురుకుల పాఠశాలలో 470 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వారి కోసం విద్యార్థులు తల్లిదండ్రులు భూపతిపాలేనికి రాకపోకలు సాగిస్తుంటరాన్నరు. సరైన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో భూపతిపాలెం గ్రామానికి బస్సు సౌకర్యం ఉండేదన్నారు. ప్రస్తుతం దాన్ని నిలిపేయడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల సమస్యల దృష్ట్యా బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

కార్టూ'నిజం'

విద్యుత్ ఛార్జీలు పెరిగాయ్, బియ్యం ధరలు పెరిగాయ్... కాయగూరల ధరలు పెరిగాయ్... అని గగ్గోలెట్టే బదులు బంగారం ధరలు తగ్గాయ్... కొనుక్కోవచ్చుగా..!!!

హత్తుకోలేని పొత్తు..!

- చంద్రబాబు రాజకీయ క్రీడలో జనసేన బలి
- మీడియా సమావేశంలో రాజమహేంద్రవరం ఎంపీ భరత్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్రంలో టిడిపి, జనసేన పొత్తు హత్తుకోలేదని, చంద్రబాబు ఆడుతున్న రాజకీయ క్రీడలో జనసేన బలి అయ్యిందని రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. మంగళవారం ఎంపీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. టిడిపి, జనసేన పొత్తులో ఆప్యాయత, అవగాహన లోపించిందన్నారు. ఆ రెండు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు పరిశీలిస్తే జనసేనను వాడుకుని వదిలేసే కరివేపాకు మాదిరిగా చంద్రబాబు చూస్తున్నారే తప్ప, కలిసి పనిచేద్దామనే ఉద్దేశం లేదన్నారు. మీడియా అడిగింది కాబట్టి ప్రస్తావిస్తున్నాను కాని ఆ పొత్తుపై తనకు ఎలాంటి ప్రత్యేక శ్రద్ధ లేదన్నారు. చంద్రబాబు మూడు ముక్కలాట ఆడుతున్నారని, అందులో పవన్‌ను జోకర్‌గా చూడటం బాధాకరమన్నారు. సినీ రంగంలో ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న హీరోగా, మెగాస్టార్ చిరంజీవి సోదరునిగా మంచి గుర్తింపు పొందిన పవన్..చంద్రబాబు చేతిలో ఎందుకు బంధీ అయిపోయారో అర్థం కావడం లేదన్నారు. 2019 ఎన్నికలలో జనసేనకు 6 శాతం ఓటు షేర్ ఉందని, ఉభయ గోదావరి జిల్లాలలో 14 శాతం ఓటు షేర్ ఉందని..అటువంటి పార్టీ టిడిపి పల్లకీ మోయాల్సిన అవసరం ఏమొచ్చిందో తెలియడం లేదన్నారు. జనసేన పార్టీ ఎదగకుండా చంద్రబాబు అడ్డుపడుతున్నారో, ఆ పార్టీని అడ్డుపెట్టుకుని ఎవరు ఎదుగుతున్నారో జనసైనికులు, ప్రజలు గ్రహించాలన్నారు. చంద్రబాబు వచ్చి చేసేదేమీ లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలనపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందన్నారు. టిడిపి, వైసిపి పాలనల్లో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాను సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, వైసిపి నగర అధ్యక్షులు అడపా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలవెల్లువతో పాడి రైతులకు ప్రయోజనం

ప్రజాశక్తి- కడియం

జగనన్న పాలవెల్లువ కేంద్రాలతో పాడిరైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఎంపిడిఒ జి.రాజ్‌మనోజ్ తెలిపారు. వేమగిరి పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన పాడి రైతుల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మార్చి 1 నుంచి కడియం మండలంలో వేమగిరి, కడియం, జేగురుపాడు, కడియపులంక, మాధవరాయుడుపాలెం గ్రామాల్లో పాల కేంద్రాలు ప్రారంభిస్తామన్నారు. ఈ కేంద్రాల్లో మంచి గిట్టుబాటు ధర దక్కుతుందన్నారు. ఆధునిక యంత్రాలతో పాల నాణ్యతను గుర్తించడం వల్ల మోసపోయే అవకాశం ఉండదన్నారు. ఈ పాలకేంద్రాల్లో పాలు పోసే పాడి రైతులకు పశువుల కొనుగోలుకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తారన్నారు. ఈ సమావేశంలో కడియం వెటర్నరీ ఎడి జి.రవివర్మ, డిఆర్‌డిఎ రాజనగరం ఏరియా కో-ఆర్డినేటర్ వై.జనార్ధనరావు, ఎపిఎం అప్పలకొండ, కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎవిఎస్.లక్ష్మి, జేగురుపాడు పశు వైద్యులు డాక్టర్ కృష్ణవేణి, జె.కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ రాజ్‌మనోస్

వెటర్నరీ అసిస్టెంట్ నియామకం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలానికి వెటర్నరీ అసిస్టెంట్‌గా జి.నాగేంద్రబాబు నియమితులయ్యారు. రైతు సంఘం జిల్లా కన్వీనర్ గారపాటి వెంకటసుబ్బారావు స్పందన కార్యక్రమంలో ఇచ్చిన అర్జీకి కలెక్టర్ స్పందించారు. ఈ మేరకు నాగేంద్రబాబును నియమించారు. సోమవారం ఆయన విధుల్లో చేరారు. కౌలు రైతుల కృషి, ప్రజాశక్తిలో వార్త ప్రచురితం అయిన కారణంగా నియామకం వెంటనే జరిగిందని పశు వైద్యులు డాక్టర్ యు.ముఖేష్ తెలిపారు

గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - గోపాలపురం

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తికి నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు ఆర్థిక సాయం అందించారు. చిట్యాలకు చెందిన గంగులకుర్తి రమేష్‌బాబు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి ఇంటికే పరిమితమయ్యాడు. నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు వెళ్లి రమేష్ బాబును పరామర్శించారు. సంఘం తరపున రూ. 7వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణుల సంఘం జిల్లా అధ్యక్షులు కడియం శ్రీనివాసరావు, గోపాలపురం నియోజకవర్గ సంఘం అధ్యక్షులు జాజి మొక్కల .శ్రీనివాస్, సంఘ వ్యవస్థాపకులు జగతా రామకృష్ణ, అధ్యక్షులు అయ్యంకి రవి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - పిఠాపురం

ఆటోలో నిబంధనలకు విరుద్ధంగా నాటుసారాను తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, ఆటోతో పాటు, 60 లీటర్ల సారాను ఎస్ఇబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ముందస్తుగా వచ్చిన సమాచారంతో ఎస్ఇబి అధికారులు గొరంపేట వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ఆటోలో తరలిస్తున్న సారాతోపాటు, వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఇబి సిఐ ఎ.ఎస్.చిరంజీవి తెలిపారు. అలాగే కిర్లంపూడి ప్రత్తిపాడు మండలంలో కేసులు నమోదయి తప్పించుకు తిరుగుతున్న ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఇబి ఎస్ఐ ఎం.ఆశాలత, సిబ్బంది వెంకన్నదొర, కృష్ణార్జున, దొరబాబు, రాంబాబు, వీరభద్రరావు, రాజు, భాస్కరరావు, సలాం పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆత్రేయపురం మండలం పేరవరం గ్రామానికి చెందిన రావిపాటి వెంకటేష్(29) మంగళవారం మృతి చెందాడు. వెంకటేష్ రాజమహేంద్రవరంలోని అపోలో ఫార్మసీలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 26న విధులను ముగించుకుని రాత్రి 9.30 ప్రాంతంలో ఇంటికి బయలుదేరాడు. ధవళేశ్వరం గ్రామానికి చేరుకునే సరికి ఎదురు వస్తున్న బైక్ ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకటేష్ తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటి నుంచి రాజమహేంద్రవరంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు

గణితంపై పట్టు అవసరం : డిఇఒ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ప్రాథమిక స్థాయి నుంచే గణితంపై పట్టు సాధించాలని జిల్లా పాఠశాల విద్యా శాఖాధికారి కె.వాసుదేవరావు విద్యార్థులకు సూచించారు. కాతేరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థుల వర్క్ బుక్ పరిశీలించి సూచనలు చేశారు. స్వయంగా విద్యార్థులకు బోర్డ్‌పై లెక్కలు బోధించారు. మధ్యాహ్న భోజన పథకంలో అందిస్తున్న రాగి జావను పరిశీలించారు. ఉపాధ్యాయులు దీక్ష యాప్‌లో మాడ్యూల్స్ పూర్తి చేశారా? ఫార్మేటివ్ -3 పరీక్షల మార్కులు ఎంట్రీ చేశారా తదితర అంశాలపై ఆరా తీశారు. ఫార్మేటివ్-4 పరీక్షలు పూర్తి అయ్యాయి కనుక తరగతిలో టాపర్స్ జవాబు పత్రాలు అందించి, వారితో కలిసి సెల్ఫీ తీసుకోవాలన్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయిని షరీనా ఉన్నారు.

శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ వీరకుమారి

బోరు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి పంచాయతీ కార్యాలయం సమీపంలో రూ.7లక్షలతో నిర్మించే తాగునీటి బోరు పనులకు సర్పంచి కడిమి వీరకుమారి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరకుమారి మాట్లాడుతూ దేవరపల్లిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీరు అందించాల్సి ఉందన్నారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో రోజు విడిచి రోజు తాగునీరు అందించడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురయ్యారన్నారు. దీంతో శివాలయం సమీపంలో బోరు ఏర్పాటు చేయడంతో ప్రత్యామ్నాయంగా పంచాయతీ నిధులతో కార్యాలయం సమీపంలో బోరు నిర్మిస్తున్నట్లు తెలిపారు ఈ బోరు నిర్మాణం పూర్తయితే దేవరపల్లి గ్రామంలో తాగునీటి సమస్య తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెలగా సాంబశివరావు, సొసైటీ అధ్యక్షుడు కడల శ్రీనివాస్, పంచాయతీ సభ్యులు పప్పు రాంగోపాల్ వైసిపి నేతలు కడిమి రాజు, ఎం.వెంకటేశ్వరరావు, ఎస్.సూర్యారావు, డి.గంగరాజు, జె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బిపి పరీక్ష చేయించుకుంటున్న సర్పంచ్

200 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

తణుకు చెందిన లయన్స్ క్లబ్ మైత్రి ఆధ్వర్యంలో కె.సావరం పంచాయతీ సర్పంచ్ నార్ని ఆధ్వర్యంలో సూర్యారావుపాలెంలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ రామకృష్ణ తన తండ్రి నానాజీ జ్ఞాపకార్థం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సొసైటీ ప్రాంగణంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని సర్పంచ్ మెండే లలితకుమారి ప్రారంభించారు. 40 మందికి కళ్లజోళ్లు అందించామన్నారు. మరో 21 మందికి కంటి ఆపరేషన్లు చేయించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మైత్రి లయన్స్ క్లబ్ తణుకు అధ్యక్షులు గమిని గోపాలకృష్ణ, అక్కాబత్తుల బాలాజీ, బి.నాగకృష్ణంరాజు, ఎస్.సతీష్, అక్కల నాగరాజు, కడియపు రాజా, టెనిన్ రాజు, కె.సత్యనారాయణ, బి.శేషగిరి, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అబాకస్‌లో గోకవరం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గోకవరం

ఇటీవల రాజమహేంద్రవరం జూబ్లీ మెమోరియల్ స్కూల్లో నిర్వహించిన అబాకస్ జిల్లా స్థాయి పరీక్షల్లో గోకవరం, తంటికొండ గ్రామాల్లో ఎస్ఎంఆర్, విద్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని పాఠశాల విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎస్ఆర్.దుర్గాప్రసాద్ తెలిపారు. విద్యార్థులు టి.విజయ రాజ్‌కుమార్, ఆకుల పూజిత, సేనాల ప్రవల్లిక, కస్తూరి మనోజ్, గుణుపూడి రాజేలను అభినందించారు.

దుర్గేష్‌కు మద్దతుగా జనసైనికుల ర్యాలీ

రాజమహేంద్రవరం రూరల్ టిక్కెట్ కేటాయించాలని డిమాండ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జనసేన తరుపున రాజమహేంద్రవరం రూరల్ టిక్కెట్‌ను జనసేన నేత కందుల దుర్గేష్‌కి కేటాయించాలంటూ ఆయనకు మద్దతుగా జనసేన నాయకులు, కార్యకర్తలు కడియం సెంటర్ నుంచి రాజమహేంద్రవరంలోని డీలక్స్ సెంటర్ వరకూ మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో జనసేన బలోపేతానికి కందుల దుర్గేష్ ఎనలేని కృషి చేశారన్నారు. ప్రజల ఆదరాభిమానాలు ఉన్న నాయకుడు దుర్గేష్‌కి రూరల్ టిక్కెట్ ఇస్తానని నమ్మకం కల్పించి చివరకు పొత్తులో భాగంగా దాన్ని దూరం చేయడం తగదన్నారు. ఈ పాదయాత్రలో దుర్గేష్ అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న జనసేన నాయకులు, కార్యకర్తలు, దుర్గేష్ అభిమానులు

ఈ కార్యక్రమంలో గట్టి నరసయ్య, గట్టి సుబ్బారావు, చెరుకూరి రామారావు, ముద్రగడ జమీ, బాక్స్ ప్రసాద్, మండల అధ్యక్షుడు సిహెచ్.చెన్నారావు, గడ్డం శివ, బీరా ప్రకాష్, యడ్ల మహేష్, యడ్ల వెంకటేష్, షేక్ అమీనా తదితరులు పాల్గొన్నారు.

బూరుగుపల్లికి మద్దతుగా నిరసన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

నిడదవోలు నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థిగా మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావును ప్రకటించాలని సూర్యరావుపాలెం సర్పంచ్ మెండే లలితకుమారి, వార్డు సభ్యులు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం నిరసన తెలిపారు. నియోజకవర్గ అభ్యర్థిగా శేషారావును ప్రకటిస్తారనే ఆశతో ఇంతకాలం ఎదురుచూశామని, తొలి జాబితాలో శేషారావు పేరు లేకపోవడం నిరాశ కలిగించిందన్నారు. రెండవ జాబితాలో తప్పనిసరిగా ప్రకటిస్తారనే నమ్మకంతో ఉన్న తమకు, రాజమండ్రి రూరల్‌కు చెందిన జనసేన అభ్యర్థిని నిడదవోలుకు కేటాయిస్తున్నారనే సమాచారం అసంతృప్తికి గురిచేసిందన్నారు. 15 ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, పార్టీకి విధేయుడుగా నడుచుకుంటున్న వ్యక్తి శేషారావు అన్నారు. ఆయనకే సీటును కేటాయించాలని లేకుంటే పార్టీలో తమ పదవులకు, సర్పంచ్ పదవులకు రాజీనామా చేస్తామని హెచ్చరించారు. బుధవారం చంద్రబాబు పాల్గొనున్న తాడేపల్లిగూడెం బహిరంగసభకు శేషారావుకు మద్దతుగా భారీ స్థాయిలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొనేందుకు వెళుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ నందిన శ్రీనివాస్, కరుటూరి మంగాయమ్మ, అంబటి శివకృష్ణ, నిమ్మగడ్డ రామకృష్ణ, కోనా ప్రసాద్, నిమ్మగడ్డ మోహన రావు, కూచిపూడి లీలా సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సర్పంచ్, వార్డు సభ్యులు

స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి-తాళ్లపూడి

విద్యార్థులు చిన్నతనం నుంచి స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశేషాలను తెలుసుకొని వారి అడుగుజాడల్లో నడుస్తూ దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని రాగోలపల్లి ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఆజాద్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరసన దీక్ష జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలని కోరుతూ 28, 29 తేదీల్లో కొవ్వూరు నియోజకవర్గంలో నిర్వహించే నిరసన దీక్షలను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుకూరి దొరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుందర్‌బాబు, పిలుపునిచ్చారు మంగళవారం కొవ్వూరు నియోజకవర్గంలో నిర్మాణ కార్మికుల పని ప్రదేశాలను సందర్శించి ఈ మేరకు కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. 1214 మెమోను రద్దు చేయాలన్నారు. దీనిపై పలుమార్లు వినతిపత్రాలు అందించినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ పథకాలను ఆపివేస్తే వైసిపికి ఎలా ఓటు వేస్తారో జగనన్నకే తెలియాలన్నారు. నియోజకవర్గం స్థాయిలో జరిగే దీక్షలకు 35 సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొంటారన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులను దీక్షలకు ఆహ్వానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేఖ నాగేశ్వరరావు, ర్యాలి బ్రహ్మానందం, జొన్నల రాంబాబు, అప్పన కృపాదాస్, రాజన్న నాయుడు, ఎం.హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

దస్తావేజు పోయినది

తూ॥గో॥జిల్లా, సీతానగరం మండలం, పురుషోత్తపట్నం శివారు, రామచంద్రపురం వాస్తవ్యురాలు అయిన ఉండవల్లి ప్రభాకరరావు, భార్య ఉండవల్లి పద్మావతి తెలియజేసుకొనునది, నాకు పోలవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో **211/1990** నంబరుతో రిజిస్టర్ ద్వారా పొందిన ఆస్తి కలదు. ఈ ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు తీసుకొని సీతానగరం వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. ఈ ఒరిజినల్ దస్తావేజులు దొరికినవారు క్రింద తెలియబర్చిన అడ్రసుకు సమాచారం ఇప్పించండి.

ఉండవల్లి ప్రభావతి
భర్త: ప్రభాకరరావు, డో.నెం. 4/17
గణేష్ దేవాలయం వీధి, రామచంద్రపురం
పురుషోత్తపట్నం శివారు, సీతానగరం మండలం,
తూ॥గో॥జిల్లా, సెల్: 9553206749

సర్టిఫికెట్ పోయినది

తూర్పుగోదావరి జిల్లా, కడియం మండలం, పొట్టిలంక గ్రామానికి చెందిన కోరశిఖ తేజ, తండ్రి: శ్రీనివాస్ అను నేను మార్చి 2015వ సంవత్సరంలో 10వ తరగతి పాసైయున్నాను. సదరు ఉత్తీర్ణత సాధించిన ఒరిజినల్ సర్టిఫికెట్ **PC/09/08116/0099688/8** నెంబర్ గల సర్టిఫికెట్ పొందియున్నాను. పొట్టిలంక నుండి జిరాక్స్ నిమిత్తం వీరవరం వెళ్లి తిరిగి వచ్చుచుండగా మార్గ మధ్యలో 10 తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్ పడిపోయినది. దొరికినవారు క్రింది చిరునామాను సంప్రదించాలని కోరుతున్నాను.

కోరశిఖ తేజ
తండ్రి: శ్రీనివాస్, డోర్ నెం. 1-232
పొట్టిలంక, కడియం మండలం
తూర్పుగోదావరి జిల్లా
సెల్: 90593 74088

పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

మార్చి 18 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు అధికారులను ఆదేశించారు. స్థానిక ఆల్కట్ గార్డెన్స్‌లో గల సత్య సాయి గురుకులంలో మంగళవారం మధ్యాహ్నం ఎంఇఒ-1, ఛీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉన్నత పాఠశాల విద్యలో పది పరీక్షలు అత్యంత కీలకమన్నారు. సెంటర్ నిర్వహణ అత్యంత కట్టుదిట్టంగా ఉండాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్, ఫ్యాన్లు, లైట్లు వంటి సౌకర్యాలు ఉండాలన్నారు. తమ కార్యాలయం నుంచి ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలను విధిగా పాటించాలన్నారు. ఈ సమావేశంలో రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఇవిబిఎస్.నారాయణ, తాడేపల్లిగూడెం డివిజన్ డివైఇఒ రవీంద్ర భారతి, కొయ్యలగూడెం డివిజన్ డివైఇఒ రామన్న దొర, దేవరపల్లి ఎంఇఒ తిరుమలదాస్, డిసిఇబి సెక్రటరీ అనిత, ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రతినిధులు రమణారావు, మంగిన రామారావు తదితరులు పాల్గొన్నారు

కాపులను బాబు వద్ద తాకట్టు పెట్టారు

పవన్‌పై వైసిపి లీగల్ సెల్ జిల్లా కార్యదర్శి రాజు విమర్శ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ టిడిపి అధినేత చంద్రబాబుతో పొత్తుపెట్టుకుని కాపులను తాకట్టు పెట్టారని వైసిపి లీగల్ సెల్ జిల్లా కార్యదర్శి పివివిఎస్‌బి.రాజు విమర్శించారు. మంగళవారం ఆర్యాపురంలోని వైసిపి లీగల్ సెల్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందకపోవడానికి కారణం చంద్రబాబే అన్నారు. ప్రత్యేక హోదా, రైల్వే జోన్, పోలవరం ప్యాకేజీలపై పవన్ కళ్యాణ్ ప్రధాన మంత్రితో ఎందుకు మాట్లాడ లేకపోతున్నారు అని ప్రశ్నించారు, తెలంగాణాలో టిఎస్‌పిఎస్ ప్రశ్నపత్రాల లీకేజీని ఎందుకు ప్రశ్నించలేదన్నారు. నేటి వరకూ కాపు ఉద్యమ నాయకులు ముద్రగడ పద్మనాభంను ఎందుకు కలవలేకపోయారన్నారు. తన పబ్బం గడుపుకుననేందుకు కాపులను బాబు వద్ద తాకట్టు పెట్టారని విమర్శించారు. ఆయనవ వెంట లీగల్ సెల్ నాయకులు బీరా అరుణ్‌కుమార్, సుమన్‌పాల్, చెరుకూరి రామారావుచౌదరి ఉన్నారు.

IN THE COURT OF HONOURABLE VII ADDL. JUNIOR CIVIL JUDGE AT RAJAMAHENDRAVARAM
O.S NO: 317 /2023

Between:
State Bank of India, RASMEC & SARC, Rajahmundry Rep. by its Manager. ***....Plaintiff***
VS
Durgam Venkateswarlu. ***...Defendant***

SUMMONS

To:
Durgam Venkateswarlu, S/o. Subbaiah, D.No: 73-21-19/4, Baba Nagar, Near Narayanapuram, Rajahmundry - 533101.

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount **Rs 2,75,705/-** together with subsequent interest and other reliefs. The above suit stand posted to **13-03-2024** for your appearance either in person or through a pleader on the above mentioned date in the said court **at 10.30 A.M** to answer the claim, failing which the matter will be disposed off as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate
Rajamahendravaram
Cell: 9059549017

విద్యాభివృద్ధికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - యానాం

యానాంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తానని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అన్నారు. ప్రభుత్వ చిల్డ్రన్స్ ఆడిటోరియంలో ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ అధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను మంగళవారం సాయంత్రం ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యానాం విద్యాభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. గత ఏడాది నవంబర్ 14 న నిర్వహించాలని అయితే అనివార్యకారణాల వల్ల నిర్వహించకపోవడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలని అన్ని రంగాలలో ముందుకు సాగేవిధంగా ,ప్రోత్సహించాలని, పిల్లల ఆసక్తిని గమనించి వారు ఆ రంగంలో రాణించేవిధంగా ప్రోత్సాహించాలన్నారు. బాల, బాలికలు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. అనంతరం విజేతలకు ఎంఎల్ఎ గొల్లపల్లి, ఆర్ఎ. మునుస్వామి బహుమతులు అందజేశారు. మున్సిపల్ ఇన్‌ఛార్జ్ కమిషనర్ రామకృష్ణ, సమగ్రశిక్ష అభియాన్ అధికారి ప్రభాకర్, శిశు సంక్షేమ శాఖ అధికారి ఆర్.శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - యానాం

యానాం కనకాలపేటలోని ధనలక్ష్మి కాలనీలో ఎంపీ నిధులతో రూ.19.87 లక్షల వ్యయంతో నిర్మించే రోడ్డు నిర్మాణానికి ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మంగళవారం భూమి పూజ చేశారు. గత కొన్నేళ్లుగా రోడ్డు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే రోడ్ నిర్మించాలని ఇటీవల ధనలక్ష్మి కాలనీ వాసులు ఎంఎల్ఎను కలిసి కోరారు. దీనికి స్పందించిన ఎంఎల్ఎ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఈ మేరకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎంఎల్ఎను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునుస్వామి, మున్సిపాలిటీ ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, సిఐ షణ్ముగం, ఎస్ఐ మురుగన్, ఆదినారాయణ, స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

IN THE COURT OF HONOURABLE III ADDL. JUNIOR CIVIL JUDGE AT RAJAMAHENDRAVARAM
OS NO: 255/ 2023

Between:
State Bank of India, RASMECCC & SARC, Danavaipeta, Rajahmundry, Rep. by. its manager. ***...Plaintiff***
VS
Boggu Sunil Kumar Reddy ***...Defendant***

SUMMONS

To:
Boggu Sunil Kumar Reddy, S/o. Krishna Reddy, Flat NO: 102, G.K. Royal Apartments, D.NO: 84-2-1/1, Padmavathi Nagar, RAJAHMUNDRY.

Please take notice that the above plaintiff filed a suit against you for recovery of the amount **Rs 2,78,722/-** with subsequent interest and other reliefs. The above suit stand is posted to **12-03-2024** for your appearance either in person or through a pleader on the above mentioned date in the said court **at 10.30 A.M** to answer the claim, failing which the matter will be disposed of as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate
Rajamahendravaram
Cell: 9059549017

సత్యదేవా నర్సరీని సందర్శించిన ఛత్తీస్‌గఢ్ రైతులు

ప్రజాశక్తి- కడియం

విజ్ఞాన పర్యటనలో భాగంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన రైతులు కడియపులంకలోని సత్యదేవా(చంటియ్య) నర్సరీని మంగళవారం సందర్శించారు. బీజాపూర్ జిల్లా జైవిక్ ఖేతి మిషన్ వ్యవసాయ శాఖ జిల్లా అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ సంజయ్ మలాకర్ ఆధ్వర్యంలో 75 మంది రైతులు నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా సంజయ్ మలాకర్ మాట్లాడుతూ దేశ, విదేశీ ఉద్యానవన సంపద ఒకేచోట నిక్షిప్తమైన ఏకైక ప్రదేశం కడియం ప్రాంతం అన్నారు. ఇక్కడ ఉన్న, కొన్ని వేల రకాల మొక్కజాతులు వాటి శాస్త్రీయ నామాలు గురించి క్షుణ్ణంగా తెలుసుకోవచ్చన్నారు. ఉద్యానవన శిక్షకులకు, రైతులకు ఈ ప్రదేశాలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఈ నర్సరీలో కొన్ని రకాల మొక్కల వివరాలను శ్రీ సత్య దేవా నర్సరీ అధినేత డాక్టర్ పుల్లా చంటియ్య, మేనేజింగ్ డైరెక్టర్ పుల్లా పెద్ద సత్యనారాయణలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని రకాలు మొక్కలు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా రైతులకు నర్సరీ యాజమాన్యం ఆతిథ్యం ఏర్పాటు చేశారు.

నర్సరీ యజమానులతో ఛత్తీస్‌గఢ్ రైతులు

సర్టిఫికెట్స్ పడిపోయినవి

ది. 27-02-2024న వాసంశెట్టి ఉపేంద్ర, తండ్రి: శ్రీరామచంద్రమూర్తి, కాట్రేనికోన మండలం, లక్ష్మీవాడ గ్రామపంచాయతీకి చెందిన నేను 2004లో 10వ తరగతి, 2006లో ఇంటర్మీడియట్ ఎంపిసి పూర్తిచేసియున్నాను. ఇటీవల నా ఒరిజినల్ మార్కు లిస్టులను జిరాక్స్ నిమిత్తము బైక్‌పై ఇంటి నుండి ముమ్మిడివరం హైస్కూల్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ మార్క్ లిస్టల ఒరిజినల సర్టిఫికెట్స్ పడిపోయినవి. వెంటనే మార్కుల లిస్టులు కోసం వెతకగా దొరకలేదు. నా మార్కుల లిస్టులు ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు: వాసంశెట్టి ఉపేంద్ర
తండ్రి: శ్రీరామచంద్రమూర్తి
కాట్రేనికోన మండలం, లక్ష్మీవాడ గ్రామపంచాయతి
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 99899 75003

21వ వార్డులో ఎంపీ భరత్ పర్యటన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని 21వ వార్డులో ఎంపీ మార్గాని భరత్ మంగళవారం పర్యటించారు. ఇంటింటా పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నగరంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రానున కాలంలో గోదావరి బండ్ రోడ్డును హైదరాబాదు ట్యాంక్ బండ్ రోడ్డు కన్నా అత్యద్భుతంగా అభివృద్ధి చేస్తానన్నారు. నగర వాసులకు 24 గంటలూ మంచినీటి సరఫరా అందేలా చూస్తానన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఎంపీగా తాను చేసిన అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో ఓటు వేసి సిటీ ఎంఎల్ఏగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి వార్డు ఇన్‌ఛార్జి ఎవి.రమణ, వార్డు పెద్దలు, వైసిపి నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పశు, కోళ్ల ప్రదర్శన

ప్రజాశక్తి - యానాం

యానాం పశు సంవర్ధక, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పశు, కోళ్ల ప్రదర్శన ఆకట్టుకుంది. స్థానిక పశువుల ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్, పరిపాలనాధికారి ఆర్.మునుస్వామి ప్రారంభించారు. పెంపకందారుతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి అన్ని విధాలా కృషి చేయనున్నట్టు తెలిపారు. ప్రదర్శనలో ఉత్తమంగా నిలిచిన వాటికి సంబంధించి ఆయా రైతులకు, పెంపకం దారులకు వారు బహుమతులు అందజేశారు.

రోగులకు మందులు అందిస్తున్న సర్పంచ్, వైద్యులు

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - గోపాలపురం

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ యండపల్లి శేఖర్‌బాబు అన్నారు. మండలంలోని సగ్గొండ, గోపవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచ్ యండపల్లి శేఖర్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. హుకుంపేట పిహెచ్‌సి వైద్యులు దుర్గాభవాని, గాయత్రి 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్‌బాబు మాట్లాడారు. జగనన్న వైద్య సురక్ష కార్యక్రమం నిరుపేదలకు వరమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మహిళ మండలి అధ్యక్షులు యండపల్లి కవిత, పంచాయతీ కార్యదర్శి అనురాధ, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఇ.పి.నెం.67/2018, ఓ.యస్.నెం.340/2010

డిహెచ్ఆర్ : కొండేపాటి జలాచంద్రరావు, తండ్రి : రామచంద్రరావు, వ.53 సం. హిందూ, పురుషుడు, వ్యవసాయం, కలవలపల్లి, చాగల్లు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా. కె.యస్.సి.జె.సి.

వెర్సస్

1) శ్రీ చక్కా రాజు (డైడ్)
2) శ్రీమతి చక్కా ఆదిలక్ష్మి భర్త : పోలారావు, వ.61, హిందూ, స్త్రీ, గృహిణి, నిడదవోలు టు సింగవరం రోడ్డు, నిడదవోలు, పశ్చిమ గోదావరి **జిల్లా, ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా. ఎన్.డి.డి.జె.సి.జె.సి.**
3) శ్రీమతి చక్కా కుసుమకుమారి, భర్త: లేటు. చక్కా రాజు, వ.38లు, హిందూ, స్త్రీ, గృహిణి, ప్రస్తుతం : యన్.టి.ఆర్. కాలనీ, హౌస్ ఆఫ్, సంగడ సూర్యకాంతం, అనపర్తి, తూర్పు గోదావరి జిల్లా.
4) చక్కా శ్రీనివాస రావు, తండ్రి: లేటు. రాజు, వ.21లు, హిందూ, పురుషుడు, విద్యార్థి, ప్రస్తుతం: యన్.టి.ఆర్. కాలనీ, హౌస్ ఆఫ్, సంగడ సూర్యకాంతం, అనపర్తి, తూర్పు గోదావరి జిల్లా,

వేలం ప్రకటన

ఈ నెంబరు డిక్రీ బాకీకి గాను యీ నెంబరు ఇ.పి. షెడ్యూలు ఇస్తిహారు దాఖలా జెడిఆర్స్ స్థిరాస్థిని ది.25-3-2024వ తేదీ ఉదయం గం. 10-30ల నుండి పై కోర్టు వారి ఎదుట వేలం వేయుదురు. గాన కావలసిన వారు పాడుకొనవచ్చును. మిగతా వివరములకై పై కోర్టు నాజరు గారి వద్ద గాని, లేక డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్ గారి వద్ద తెలుసుకొనవలెను.

షెడ్యూలు

పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం : తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు మండలం, నిడదవోలు సబ్ రిజిస్ట్రార్‌లో చేరిన నిడదవోలు మున్సిపాల్టీ పరిధిలోని నిడదవోలు పట్టణంలోని జెడిఆర్స్ తాలూకు సంపూర్ణ హక్కుభుక్తములలో గల ఆర్.యస్.నెం.167/1రు 13వ వార్డులో పాత డోర్ నెం. 13-15-15, కొత్త వార్డు నెం. 13-14-2/41 ఇంటికి దగ్గరలో గల 150 చ.గ.లు స్థలమునకు **హద్దులు : తూర్పు** : అ 37-6 లు రోడ్డు **దక్షిణం :** అ 35-6 వరదా కృష్ణవేణి గారి తాలూకు స్థలం **పడమర :** అ 37-6లు చక్కా ఆదిలక్ష్మి, **ఉత్తరం :** అ 37-6లు యెరుబూడి సోమేశ్వరరావు గారి స్థలం. యీ హద్దుల మధ్య చ.గ.150లు స్థలం.

డి.హెచ్.ఆర్.విలువ	: రూ.2,00,000/లు
అమీనా విలువ	: రూ.22,50,000/- లు
యస్.ఆర్.ఒ. విలువ	: రూ.6,00,000/-లు
జెడిఆర్స్ విలువ	: నిల్

ఇట్లు
సం/-మేడూరి వి.యస్.కె.శ్రీనివాస్, న్యాయవాది
డోర్ నెం.10-7-1, గౌతమీనగర్, కొవ్వూరు, కొవ్వూరు మండలం,
ప॥గో॥జిల్లా (ప్రస్తుతం తూ॥గో॥జిల్లా), సెల్ నెం.9705197335

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 594/2023 in
O.P. No. 42/1973

Between:
Jammi Venkata Krishna Rao ***...Petitioner***
AND
J.V.H.Dikshitulu & Others ***..Respondents***

R-1: Jammi Venkata Hanuma Dikshithulu, S/o. Chikka Rao, Hindu, aged 88 years, D.No. 12-7-17, Vyparapuntha, Peddapuram, Kakinada District.

R-2: Jammi Koneti Rao, S/o. Chikka Rao, Hindu, aged 89 years, D.No. 12-7-17, Vyparapuntha, Peddapuram, Kakinada District.

R-3: Jammi Srinivasa Rao, S/o. Chikka Rao, Hindu, aged 89 years, D.No. 12-7-17, Vyparapuntha, Peddapuram, Kakinada District. ***...1, 2, 3 Respondents***

పై నెంబరు పిటిషన్‌లో 1, 2, 3 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 01-3-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **ఎం.జగన్నాథ దాస్**
27-3-2024 అడ్వకేట్, రాజమండ్రి

<u>నోటీసు</u>

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 178/2021

Between:
సత్తి సూరారెడ్డి, తండ్రి: సత్తి పనసారెడ్డి, హిందువు, వయస్సు 51 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 19-56/64, శ్రీనగర్, మండపేట, తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు JCJ. **-వాది**

మరియు

నాగిడి కామేశ్వరమ్మ (died) మరియు ఇతరులు **-ప్రతివాదులు**

1. నాగిడి కామేశ్వరమ్మ, భర్త: లేటు కామేశ్వరరావు, వయస్సు 70 సం॥లు, ఇంటి పని, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ (died)

2. పెమ్మాడ సత్యవేణి, భర్త: సత్యనారాయణ, (తండ్రి: లేటు నాగిడి కామేశ్వరరావు), వయస్సు 52 సం॥లు, ఇంటి పని, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ.

3. నాగిడి సత్యనారాయణ, తండ్రి: లేటు కామేశ్వరరావు, వయస్సు 48 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ.

4. సరిపల్లి సత్య, భర్త: కృష్ణ, (తండ్రి: లేటు నాగిడి కామేశ్వరరావు), వయస్సు 46 సం॥లు, ఇంటి పని, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ.

5. ధర్మాడి శ్రీలక్ష్మి, భర్త: శ్రీనివాసరావు, (తండ్రి: లేటు నాగిడి కామేశ్వరరావు), వయస్సు 52 సం॥లు, ఇంటి పని, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ.

6. పినపోతు శ్రీదేవి, భర్త: పల్లపురాజు, (తండ్రి: లేటు నాగిడి కామేశ్వరరావు), వయస్సు 52 సం॥లు, ఇంటి పని, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ.

పై నెంబరు దావా గ్రంథములో వాది మీలో 6వ ప్రతివాది మరియు 1 టు 5 ప్రతివాదుల పైన ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం పై కోర్టులో రూ. 5,16,000/-లకు దావా దాఖలు చేసినందున మరియు వాది, 6వ రెస్పాండెంట్/ ప్రతివాది మరియు 1 టు 5 రెస్పాండెంట్స్/ ప్రతివాదుల పైన I.A. No. 297/2021 రులో మీ యొక్క ఆస్తిని తోడజప్తు చేయమని పిటిషను దాఖలు చేసియున్నారు.

సదరు పై దావా గ్రంథములోను మరియు I.A. నెంబరులోను శ్రీ కోర్టు వారు 6వ ప్రతివాది అయిన మీకు పలుమార్లు సమన్లు మరియు నోటీసులు పంపించినప్పటికి మీరు వాటిని తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియపరచవలసినదిగా పై కోర్టు వారు ఆదేశించినందున మీకు యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా, పై దావా గ్రంథములోను మరియు పై I.A. నెంబరులోను మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల **ది. 14-03-2024వ తేదీన** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు అయ్యి మీ వాదనను తెలియపరచుకోవలెను. లేనియెడల పై కోర్టు వారు మీకు పరోక్షముగా నిర్ధారించబడునని మీకు తెలియపరచడమైనది.

వి.ఎస్.ఎస్.చౌదరి, అడ్వకేట్ & నోటరీ
మండపేట మండపేట, తూ॥గో॥జిల్లా
తేదీ.27-02-2024 సెల్: 9849582160